# మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- సీఎం కేసీఆర్ పాలనలో వారిలో నూతన చైతన్యం
- మెగా టెక్స్‌టైల్ పార్కులో 10 వేల మందికి ఉపాధి
- కాంగ్రెస్ హామీలను ప్రజలు విశ్వసించరు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


మండల సమాఖ్య సభలో ప్రసంగిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వర్ధన్నపేట, సెప్టెంబర్ 30 : గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక శక్తిని పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం రూ.10కోట్లతో ఆరు లైన్ల జాతీయ రహదారి విస్తరణ, రూ.3 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు పనులకు కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. మధ్యాహ్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన స్వర్ణభారతి మండల సమాఖ్య 14వ వార్షిక మహాసభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో మహిళలు నిత్యం తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత కేవలం 9 ఏళ్లలోనే సీఎం కేసీఆర్ మిషన్‌భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన గోదావరి జలాలను అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక మహిళా సంఘాలను దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ ప్రారంభిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని బలోపేతం చేసి మహిళలకు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారనారు. ప్రధానంగా మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యువతులు, మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్లను అందించినట్లు తెలిపారు. అంతేకాక కరోనా సమయంలో కూడా ట్రస్ట్ ద్వారా సేవలందించినట్లు ఆయన వివరించారు.

**టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు**

పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సంగెం టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు మంత్రి దయాకర్‌రావు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మొదటి దశ శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. అంతేకాక ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థుల దుస్తులను ఇప్పటికే మహిళలు కుడుతూ ఉపాధి పొందుతున్నారన్నారు. అయినా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు కంపెనీలతో మాట్లాడినట్లు చెప్పారు. త్వరలోనే సంగెం, తొర్రూరు కేంద్రాల్లో కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు మరింత నైపుణ్యం పెంచుకొని ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అంతేకాక మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి కుటీర పరిశ్రమల స్థాపనకు కూడా తనవంతుగా సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వివిధ బ్యాంకుల నుంచి మంజూరైన రూ.43 కోట్లకు సంబంధించిన చెక్కులను మంత్రి అందజేశారు. అలాగే, పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, గృహలక్ష్మి ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

**రూరల్ మార్ట్ ప్రారంభం**

స్వర్ణభారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన రూరల్ మార్ట్‌ను మంత్రి దయార్‌రావు ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులు కుటీర పరిశ్రమల ద్వారా తయారు చేసిన ఆహార ఉత్పత్తులతో పాటు ప్రజలకు అవసరమైన వస్తువులను విక్రయించేందుకు ఈ రూరల్ మార్టును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలకు చెందిన గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఆహార ఉత్పత్తులను తయారు చేసి, రూరల్ మార్టులో విక్రయించుకోవాలని సూచించారు. దీనివల్ల సంఘం ఆర్థికంగా మరింత బలోపేతమవుతుందని వివరించారు.

**కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మరు**

రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలను ప్రజలు ఏ మాత్రం నమ్మరని మంత్రి దయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం పాలిస్తున్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ హామీలు అమలు కావడం లేదన్నారు. వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఈ హామీలను అమలు చేసి తెలంగాణకు వచ్చి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో మిట్టపల్లి సంపత్‌రావు, మండల ప్రజాప్రతినిధులు, సెర్ప్ అధికారులు, మండల, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


కోనారెడ్డి చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరూరి తదితరులు

## స్వరాష్ట్రంలో చెరువులకు మహర్దశ

- మత్స్యకారులకు పెరిగిన ఉపాధి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- కోనారెడ్డి చెరువులో 2,86,500 చేప పిల్లల విడుదల

వర్ధన్నపేట, సెప్టెంబర్ 30 : సమైక్య రాష్ట్రంలో పూర్తిగా జీర్ణావస్థకు చేరుకున్న చెరువులు స్వరాష్ట్రంలోని బీఆర్‌ఎస్ పాలనలో మహర్దశకు చేరుకున్నాయని బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని కోనారెడ్డి చెరువులో మత్స్యశాఖ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఉచిత చేప పిల్లలను కలిపారు. అనంతరం చెరువు కట్టపై జరుగుతున్న మరమ్మతు పనులు, తూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోనే అత్యంత పెద్దదైన కోనారెడ్డి చెరువుకు పూర్వ వైభవం తీసుకురావడానికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది రోజులకే పట్టణానికి చెందిన రైతులు, ప్రజల కోరిక మేరకు తానే స్వయంగా సొంత ఖర్చులతో కట్టు కాలువను మరమ్మతు చేసి, చెరువులోకి కోనాయిచలం నుంచి నీటిని తీసుకువచ్చినట్లు చెప్పారు. భారీ వర్షాలకు చెరువు కట్ట కోతకు గురికావడంతో దాన్ని పూర్తిస్థాయిలో రూ.14కోట్లతో మరమ్మతు చేపడుతున్నట్లు చెప్పారు. అంతేకాక గతంలో మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన మాట ప్రకారం చెరువు కట్టను సమర్థవంతంగా తయారు చేయడంతో పాటు మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు కావాల్సిన పనులను కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువులు బాగుంటేనే గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారనే భావనతో సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయతో వాటిని పూర్తిస్థాయిలో మరమ్మతు చేయించినట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు సమృద్ధిగా నీరు లభించడంతో పాటు భూగర్భ జలాలు పెరిగాయని ఎమ్మెల్యే వివరించారు. అలాగే, వర్ధన్నపేట పట్టణ ప్రధాన కూడలితోపాటు రోడ్డు వెంట సెంట్రల్ లైటింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక కూడా సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం ఎనిమిదేళ్లుగా ఉచితంగా చేప పిల్లలను చెరువుల్లో కలుపడం వల్ల మత్స్యకారులకు ఉపాధి పెరిగిందన్నారు. ఈ ఏడాది కూడా నియోజకవర్గంలో అనుకున్న లక్ష్యం మేరకు చేప పిల్లలను చెరువుల్లో కలుపుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే కోనారెడ్డి చెరువులో రూ.4.64లక్షల విలువ చేసే 2,86,500 చేప పిల్లలను కలిపినట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, జిల్లా మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, కౌన్సిలర్లు రాజమణి, రవీందర్, రామకృష్ణ, నాయకులు పాలకుర్తి సారంగపాణి, పూజారి రఘు, ఎండీ రహీం, పులి శ్రీను, డాక్టర్ శ్రీనివాస్, అన్వర్, సురేశ్ పాల్గొన్నారు.

## తెలంగాణలో క్రీడలకు ప్రోత్సాహం


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్ పోశాల పద్మ

కరీమాబాద్, సెప్టెంబర్ 30 : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్–2023 ఆధ్వర్యంలో అండర్–14, అండర్–17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వరంగల్ జోన్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు ఉజ్వలతో భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రభుత్వ సహకారంతో

**స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి**
**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ తూర్పులో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అండగా ఉన్నారన్నారు. క్రార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ–స్వామి గౌడ్, సురేశ్, నాయకులు పోశాల స్వామి, ఈదుల భిక్షపతి పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవాలో స్వచ్ఛందంగా పాల్గొనాలి

**మేయర్ గుండు సుధారాణి**

వరంగల్,సెప్టెంబర్ 30 : స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించే పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని మేయర్ గుండు సుధారాణి ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10 నుంచి 11 గంటలకు వరకు స్వచ్ఛ వారియర్లుగా మారి, పనులు చేయాలని పిలుపునిచ్చారు. ఏడాదిలో ఒక గంట నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రకాళీ ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో బల్దియా అధికారులు పాల్గొనాలని కోరారు.

## 3న సదరం క్యాంపు

వరంగల్,సెప్టెంబర్ 30 : సదరం క్యాంపును ఈ నెల 3న నిర్వహించనున్నట్లు డీఆర్‌డీవో శ్రీనివాస్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు దివ్యాంగులు మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఎంజీఎంలో మధ్యాహ్నం 12 గంటలకు క్యాంపు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
సబ్ ఎడిటర్లు కావలెను
ప్రముఖ దినపత్రిక నమస్తే తెలంగాణ
వరంగల్ యూనిట్
కార్యాలయంలో పని చేయడానికి
సీనియర్ సబ్ ఎడిటర్లు/సబ్ ఎడిటర్లు
కావలెను.
తెలుగు భాష, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ మీద పట్టు,
ప్రధాన పత్రికల్లో సబ్ ఎడిటర్‌గా పని చేసిన అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను
hr@tppl.news మెయిల్ ఐడీకి
ఈ నెల 5 లోగా పంపగలరు.
వివరాలకు 040-23291159

An ISO 9001:2015 Certified Company
అక్షర చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
విలువైన ఆస్తుల అమ్మకం
PRIME PROPERTIES FOR SALE

| | |
|---|---|
| Nakkalagutta Corporate Office | 862 Sq.yds with 15800 sft Central A/c 5 floors building with cellar parking. Side open place plot also |
| Beside REC (NIT) Petrol Pump | 234 Sq.yds with shed (Present Rental income 1.10 Lacks per month) |
| Warangal - Khammam Highway Panthini Village NH 563 Facing Just 12 kms from Wgl Railway Station | 12.03 Acres with Rice Mill. Highway Road Facing 1000 Fts. |
| Gadipally, Gunturpally Adjacent to Kakatiya Smart City D.P.No. 36/2017 | 10 Acres Land (Beside upcoming Airport) |
| Yadadri Adjacent to VIP Cottages | 4.26 Acres |
| Hyderabad to Bangalore Highway NH 44 | Kethireddypally 5.19 Acres |
| Wgl. to KMM Highway Naidu pump Circle Urus Village | 316 Sq.yards plot |
| Dammannapeta Village (Main road, Dammannapet to Zaffargadh Road | 26 Acres |

For more details Contact: 9640564444